రాజమహేంద్రవరం

రైతు బజారులో ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట-30, వంకాయలు నలుపు-20-గులాబీ-24/ తెలుపు-20/దొమ్మేరు-30, బెండ-26, కాకర-26, బీర పందిరి-46, దొండ-18, క్యారెట్-34, బీట్‌రూట్-32, గోరు చిక్కుళ్లు-26, దోస-20, ఆనబ-20/22, చిక్కుళ్లు-70/82, పచ్చిమిర్చి-38/లావులు-30, బంగాళ దుంపలు-18, ఉల్లిపాయలు-48

5న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

వి.ఎల్.పురం: జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నిక పోలింగ్ నేపథ్యంలో రాష్ట్ర కార్మిక కమిషనర్(విజయవాడ) ఆదేశాల మేరకు జిల్లాలోని దుకాణాలు, వివిధ వాణిజ్య సంస్థల్లో పనిచేసే కార్మికులకు ఈ నెల 5న వేతనంతో కూడిన సెలవు ప్రకటిస్తున్నట్లు ఏలూరు జోన్-2 జాయింట్ లేబర్ కమిషనర్ ఎ.గణేష్, రాజమహేంద్రవరం సహాయ కమిషనర్ కాశీశివనాగ మల్లేశ్వరరావు తెలిపారు. ఆయా యాజమాన్యాలు కార్మికులకు చట్టప్రకారం ఆ రోజున వేతనంతో కూడిన సెలవు తప్పనిసరిగా మంజూరు చేయాలన్నారు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897

టి.నగర్, న్యూస్‌టుడే:
సమస్య: స్థానిక పి అండ్ టి కాలనీలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. **- సూర్యారావు**
సమస్య: విద్యానగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. **- ఆలీ**
సమస్య: సీతంపేటలో విద్యుత్తు దీపాలు పని చేయడం లేదు. **- లక్ష్మీ**
సమాధానం : తక్షణం సిబ్బందిని పంపించి, మరమ్మతులు చేయిస్తాం.
- విమల, ఎలక్ట్రికల్ ఏఈ
సమస్య: సంజీవయ్యనగర్ కాలువల్లో పూడిక తొలగించడం లేదు. **- సౌమ్య**
సమస్య: స్టేడియం రోడ్డు వెనుక వీధుల్లో పూడిక పేరుకుపోతుంది. **- ప్రసాద్**
సమాధానం : సిబ్బందితో కాలువలను శుభ్రం చేయిస్తాం.
- వినూత్న, ఎంహెచ్‌వో

సాకారం కాని సొంతింటి కల

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: టిడ్కో గృహాల విషయంలో గత ప్రభుత్వ విధానాలు లబ్ధిదారుల పాలిట శాపాలుగా మారాయి. గత తెదేపా హయాంలో ప్రారంభించిన టిడ్కో గృహ సముదాయాలను వైకాపా నిలిపేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారుల చేతికి తాళాలు ఇచ్చారు. మొదటి దశలో పూర్తయిన వాటిలోకి గృహ ప్రవేశం చేశారు. రెండో దశలో చేపట్టిన నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయాయి. చివరి దశలో ఉండగానే జగన్ నిధులు మళ్లించారు. అందరికీ ఇళ్లు పేరుతో స్థలాలు ఇస్తానంటూ లబ్ధిదారులను ఏమార్చారు. చివరి దశలో ఉన్న నిర్మాణాలను వదిలేశారు. వీటినిపూర్తి చేయడానికి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. తాగునీటి సదుపాయం, రిజర్వాయర్లు, సెప్టిక్ ట్యాంకులు, కాలువల నిర్మాణాలు కీలక దశకు చేరుకున్నాయి. మరోవైపు లబ్ధిదారుల చేతికి తాళాలు అందించారు.

ఇదీ పరిస్థితి

- ✦ కొత్తగా నిర్మించిన ఇళ్లకు విద్యుత్తు మీటర్లు అమర్చాల్సి ఉంది.
- ✦ వైరింగ్ పూర్తి చేశారు.. కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది.
- ✦ కొన్ని చోట్ల నిర్మాణాలు ఆలస్యం కావడంతో గతంలో వేసిన తీగలు చోరీకి గురయ్యాయి.
- ✦ తలుపులు, కిటికీలకు ఉన్న ఇనుప ఊచలు సైతం మాయమవుతున్నాయి.
- ✦ లబ్ధిదారులు నివాసం ఉండకపోవడంతో దొంగతనాలు పెరుగుతున్నాయి.
- ✦ తాళాలు చేతికిచ్చినప్పటికీ పనులు మిగిలి ఉండడంతో ఇక్కడ ఉండేందుకు వెనుకడుగు వేస్తున్నారు.
- ✦ ఇప్పటికే ఇళ్లు నిర్మించి ఏడేళ్లు అవుతున్న తరుణంలో సామగ్రి పాడైపోతోంది.



బొమ్మూరు ఫేజ్-2లో నిర్మించిన టిడ్కో గృహాలు

అద్దె ఇంట్లో ఉంటూ వడ్డీలు చెల్లిస్తూ..

రాజమహేంద్రవరం అర్బన్ , గ్రామీణం పరిధికి సంబంధించి బొమ్మూరు ఫేజ్-1లో 2528 గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశారు. ఫేజ్-2లో 1200 ఇళ్లకు సంబంధించి తాళాలు ఇచ్చినా గృహ యోగం జరగడం లేదు. నామవరంలో 1104, హుకుంపేట డి-బ్లాక్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. లబ్ధిదారులు అద్దె ఇళ్లలోనే ఉంటున్నారు. అద్దె చెల్లిస్తూ, మరోవైపు ఇంటి నిర్మాణానికి తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లిస్తున్నారు.

విద్యుత్తును ఆదా చేద్దాం

దేవీచౌక్, న్యూస్‌టుడే: విద్యుత్తును ఆదా చేసి భవిష్యత్తు తరాలకు వనరులను అందించాలని వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సేవ్ ఎనర్జీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అటవీశాఖ అధికారి పి.ప్రభాకర్ రావు మాట్లాడుతూ విద్యుత్తు వినియోగం తగ్గితే కాలుష్యం తగ్గుతుందన్నారు. సౌరశక్తి, విండ్ ఎనర్జీ వంటి పునరుత్పాదక శక్తిని వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎల్ఈడీ బల్బులను వినియోగించాలన్నారు. అవసరం లేనప్పుడు స్విచ్ ఆఫ్‌చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ విద్యుత్తు ఆదా చేయడం అంటే డబ్బు ఆదా చేయడం మాత్రమే కాదని, భవిష్యత్తు తరాలవారికి వనరులు మిగల్చడం అన్నారు. ఈ చిన్న అలవాటు పెద్ద మార్పుకు దారితీస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులతో సుస్థిర జీవనశైలి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రెండుగంటలపాటు కళాశాలలోని అన్ని గదులు, ప్రయోగశాలల్లో లైట్లు, ఫ్యాన్లు స్విచ్ ఆఫ్ చేశారు. అధ్యాపకులు డాక్టర్ సీహెచ్ కోమల లక్ష్మి, డాక్టర్ పి.సురేఖ, డాక్టర్ బి.దుర్గా లక్ష్మి, సత్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అటవీశాఖ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


డివిజనల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఎల్ఐసీ ఉద్యోగుల ఆందోళన

దేవీచౌక్, న్యూస్‌టుడే: ఐడీబీఐ బ్యాంకు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఎల్ఐసీ ఉద్యోగులు సోమవారం రాజమహేంద్రవరం మోరంపూడి సమీపంలోని డివిజనల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్, అధ్యక్షుడు వి.ఈశ్వరరావు మాట్లాడుతూ ఐడీబీఐ బ్యాంకును కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ కంపెనీకి విక్రయించడం ప్రభుత్వ బ్యాంకును విదేశీ ఇన్వెస్టర్ల పరం చేయడమేనని విమర్శించారు. ప్రభుత్వం తన వాటాలో 30.48 శాతం, ఎల్ఐసీ తన వాటాలో 30.24 శాతాన్ని విక్రయించడానికి అనుమతి ఇచ్చిందన్న వార్తలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. తొమ్మిదేళ్ల కిందట నష్టాల్లో ఉన్న బ్యాంకు ఎల్ఐసీ ఆధ్వర్యంలో కోలుకుని నికర లాభాల స్థాయికి చేరిందని పేర్కొన్నారు. పురోగతి సాధిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఐడీబీఐ బ్యాంకులో ఎల్ఐసీ తన వాటాను ఉపసంహరించుకోవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదన్నారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటివి కేవలం నినాదాలుగా మిగలకూడదంటే ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘం నాయకులు సత్యదేవ, గన్నెయ్య, పీఎస్ఎన్ రాజు, విశ్వనాథ్, శ్రీదేవి, బి.శ్రీనివాసరావు, శిరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిషత్ పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 5న పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నియోజకవర్గాల ప్రత్యేక అధికారుల, సంబంధిత శాఖల అధికారులతో పరిషత్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

● 4న ఉదయానికే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి, పోలింగ్ సిబ్బంది తరలింపునకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ● రవాణా సౌకర్యాలు, వాహనాల లభ్యత, సిబ్బంది కేటాయింపు తదితర అంశాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. ● ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్తు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. జేసీ మేఘాస్వరూప్, జడ్పీ సీఈవో రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


విజేతలతో శ్రీశిరిడీ సాయి విద్యానికేతన్ పాఠశాల డీన్ కె.శ్రీనివాస్


పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మెప్పించారు..బహుమతులు సాధించారు.

☛ ఉత్సాహంగా 'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని మోరంపూడి శ్రీ శిరిడీసాయి విద్యానికేతన్‌లో ఈనాడు ఈటీవీ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు సోమవారం జరిగాయి. పాఠశాల డీన్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు నిరంతరం పుస్తక పఠనం, చిత్రలేఖనం అలవాటు చేసుకుంటే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవచ్చన్నారు. పోటీల్లో కె.నిహిత (8వ తరగతి), డి.అమిత్ అనన్య (10వ తరగతి), బి.విధాత్రి (8వ తరగతి) మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. విజేతలకు ఈనాడు-ఈటీవీ సమకూర్చిన బహుమతులను డైరక్టర్ శ్రీవిద్య, డీన్ కె.శ్రీనివాస్ అందించగా పోటీలకు శివప్రసాద్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ● శ్రీశిరిడీ సాయి జూనియర్ కళాశాలలో చిత్రలేఖనం పోటీలు సోమవారం జరిగాయి. ఈ పోటీల్లో జి.మధు చంద్రిక (జూ.ఎంహెచ్ఈపీ), ఎన్.జోయ్‌సీ సుసాన్ జాన్, పి.నవ్యగీతిక (జూ.జీహెచ్ఈపీ) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ఈనాడు-ఈటీవీ సమకూర్చిన బహుమతులను కళాశాల డీన్ బాబురెడ్డి బహుమతులు అందించగా ఐశ్వర్య పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.


బహుమతులు సాధించిన విద్యార్థులతో శ్రీ శిరిడీ సాయి జూనియర్ కళాశాల డీన్ బాబురెడ్డి


చిత్రాలు వేస్తున్న విద్యార్థులు

రేషన్ సరకుల సరఫరా నిలిపేస్తే చర్యలు : జేసీ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: తమ ఆధార్‌కార్డుకు అనుసంధానమైన మొబైల్ నంబర్ వివరాలు ఇవ్వలేదని, ఈకేవైసీ చేయించుకోలేదనే కారణాలతో రేషన్ లబ్ధిదారులకు ఎవరైనా డీలర్లు సరకుల పంపిణీ నిలిపివేస్తే వెంటనే 1967 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జేసీ వై.మేఘాస్వరూప్ సూచించారు. సరకులు నిలిపివేయాలని పౌరసరఫరాల శాఖ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. జిల్లాలోని రేషన్ కార్డుదారులందరికీ యథావిధిగా సరకులు పంపిణీ చేయాలని, పై కారణాలను చూపించి రేషన్ నిలిపివేయడానికి వీలులేదని డీలర్లకు స్పష్టం చేశారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలం ఇనుగంటివారిపేటకు చెందిన యల్లామెల్లి రాజు సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ చూపారు. 59 కిలోల విభాగంలో 485 కిలోల బరువు ఎత్తి బ్రాంచి మెడల్ సాధించారు. కేరళలో ఈ నెల 4వ తేదీ వరకు వివిధ విభాగాల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.

ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి

టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు.సోమవారం ఆయన ఛాంబర్‌లో ఎన్నికల నిర్వహణపై ఆయా విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల విధులకు నియమితులైన ప్రతి అధికారి విధి విధానాలను సమర్థంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి లోపాలకు తావులేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, ఎస్ఈ రీటా, ఎంహెచ్‌వో వినూత్న, ఈఈలు మదర్షా ఆలీ, మాధవి, సిటీ ప్లానర్ నాయుడు , మేనేజరు అబ్దుల్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

● భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. సోమవారం ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. హైటెక్ బస్టాండ్, క్వారీ మార్కెట్, దండి మార్చి జంక్షన్, లాలాచెరువు, జీటీ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటన సాగించారు.


ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న కమిషనర్ రాహుల్ మీనా

యోగా, చదరంగం, కరాటే పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: జిల్లా స్కూలుగేమ్స్ సంఘం ఆధ్వర్యంలో అండర్-14, 17 బాల, బాలికల యోగా, చదరంగం, కరాటే పోటీలు రాజమహేంద్రవరంలోని దానవాయిపేట మున్సిపల్ స్కూలు, నేషనల్ బేసిక్ స్కూల్లో జరిగాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. పోటీలను డీఎస్‌డీఓ డీఎంఎం శేషగిరి ప్రారంభించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు స్కూలుగేమ్స్ పోటీలు దోహదపడతాయన్నారు. అనంతరం ప్రతిభావంతులైన జిల్లా జట్టు క్రీడాకారులను ఎంపిక చేశామని వీరిని త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు సంఘ కార్యదర్శి శ్రీనివాస్, వ్యాయామోపాధ్యాయుల సంఘ అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి వీరబాబు పేర్కొన్నారు. సంఘ కార్యదర్శి అన్నపూర్ణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి.సింహాద్రిరావు, ఎస్.రవికుమార్, పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.


ఎంపికైన అండర్-14 కరాటే బాలుర జట్టు

నగరంలోకి గోదారి..!

వర్షం వస్తే మునుగుతున్న చారిత్రక నగరి

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: చారిత్రక నగరంగా పేరు గాంచిన రాజమహేంద్రవరం చిన్నపాటి చినుకులకు చిగురుటాకులా వణిపోవల్సిన పరిస్థితి నెలకొంది. తేలికపాటి వర్షం కురిస్తే పలు ప్రాంతాలు చెరువులను తలపిస్తాయి. గోదావరికి చెంతన ఉన్నవే కాకుండా నదికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో మోకాలిలోతు నీరు చేరుతోంది. మురుగు చేరి నగర వాసుల రోజువారీ జీవనానికి ఆటంకం కలుగుతోంది. చిరు వ్యాపారుల పాలిట వర్షం శాపంగా మారుతోంది. రోజువారీ ఆదాయానికి వర్షం గండికొడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం వేకువజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి కోటిపల్లి బస్టాండ్, గోదావరికి దూరంగా ఉన్న కోరుకొండ రోడ్డు వంటి ప్రాంతాలు సైతం జలమయమయ్యాయి. గంటపాటు ఏకధాటి వర్షం కురిస్తే నగరం గోదారి అవుతోంది.


శ్యామలా సెంటర్‌లో ....


రైల్వేస్టేషన్ దారిలో పాదచారుల అవస్థలు


వర్షపునీటిలో చోదకుల పాట్లు

ఏయే ప్రాంతాలు అంటే

శ్యామలా సెంటరు, కంబాలచెరువు, హైటెక్ బస్టాండ్, చిరంజీవి బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు వంటి ప్రాంతాల్లోని కాలువల్లో పూడిక పెరిగిపోయింది. వీటిని ప్రక్షాళన చేస్తేనే కొంత సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంది. మరోవైపు పలు ప్రాంతాల్లో భూగర్భ కేబుల్ ఏర్పాటు పనులకు గోతులు తవ్వి వదిలేశారు. భారీ వర్షానికి పూర్తిగా నీటితో నిండిపోతున్నాయి. పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో యంత్రాంగం ముందుగా ముంపు సమస్యపై దృష్టి సారించాల్సి ఉంది.


అటకెక్కిన నిబంధనలు



నగరంలో ట్రాఫిక్ కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మరోవైపు కొంత మంది వాహన చోదకులు ఏ మాత్రం నిబంధనలు పాటించడం లేదు. వాహనాల్లో పరిమితికి మించి సరకులను రవాణా చేస్తుండడం పరిపాటిగా మారుతోంది. ప్రధానంగా తాడితోటలోని దుస్తుల మార్కెట్‌లో ఇలాంటి వాహనాల వల్ల చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. **-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు**

పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి సారించాలి

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా సోమవారం నగరంలోని మెరక వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఉప వైద్యారోగ్య అధికారి చలపతిరావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో సౌర శక్తి, పవన శక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. అనంతరం యూపీహెచ్‌సీ పనితీరుపై సమీక్ష నిర్వహించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఇన్‌ఛార్జి వైద్యాధికారి దిలీప్ కృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో చలపతిరావు

మాదక ద్రవ్యాలు రవాణా చేసే వ్యక్తిపై పిట్ ఎన్డీపీఎస్ చట్టం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసే వ్యక్తిపై పిట్ ఎన్డీపీఎస్ చట్టం అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసుల వివరాల ప్రకారం.. రాజమహేంద్రవరంలోని తుమ్మలోవ ప్రాంతానికి చెందిన(ప్రస్తుతం ధవళేశ్వరం టిడ్కోగృహాలు) గారా రవితేజ అలియాస్ గ్యాంగ్‌స్టర్ తేజ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, శాంతిభద్రతల సమస్యకు కారణమయ్యే నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొంటున్నాడు. దీనిపై మూడోపట్టణ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి.అప్పారావు సమగ్ర దర్యాప్తు చేసి ఎస్పీకి నివేదిక పంపారు. ఆ వ్యక్తిపై పిట్ ఎన్డీపీఎస్ నిర్బంధ చట్టం అమలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపగా సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇప్పటికే ఓ కేసులో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న నిందితుడికి అధికారికంగా ఉత్తర్వులు అందజేసి పిట్ ఎన్డీపీఎస్ చట్టాన్ని అమలు చేశారు.

గుంత..తప్పని చింత



నగరంలోని నిత్యం రద్దీగా ఉండే బైపాస్ రోడ్డులో ప్రధాన రహదారి మధ్య భారీ గుంతలు ప్రమాదకరంగా మారాయి. విశాఖపట్టణం, కాకినాడకు వెళ్లే జాతీయ రహదారికి అనుసంధానం చేసే ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహదారులు, పాదచారులతో రద్దీగా ఉంటోంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని నగరవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు**

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: విధులు ముగించుకుని ఇంటికెళ్తున్న మహిళ మెడలో ఇద్దరు దుండగులు బంగారం గొలుసు లాక్కెళ్లిన ఘటన మూడోపట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. నగరానికి చెందిన కాళ్ల వెంకట విజయలక్ష్మి స్థానిక కోర్టులో గుమస్తాగా పని చేస్తున్నారు. సోమవారం సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి నడిచి వెళ్తున్న క్రమంలో టీచర్స్ కాలనీ వద్ద ఇద్దరు దుండగులు ద్విచక్రవాహనంపై వచ్చి ఆమె మెడలోని 40 గ్రాముల బంగారం గొలుసు లాక్కెళ్లిపోయారు. వెంటనే ఆమె 112కు ఫోన్ చేయగా మూడోపట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సీసీటీవీ ఫుటేజీ తనిఖీ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

పోలింగ్ సిబ్బందికి శిక్షణ

కడియం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా విధుల్లో పాల్గొనే సుమారు 190 మంది సిబ్బందికి పోలింగ్ నిర్వహణపై కడియం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం శిక్షణ ఇచ్చారు. పోలింగ్ రోజున పీవో, ఏపీవోలు అనుసరించాల్సిన అంశాలను వివరించారు. బుధవారం ఉదయం నుంచి ఎంపీడీవో కార్యాలయం నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రితో మండల వ్యాప్తంగా ఉన్న 78 పోలింగ్ బూత్ వద్దకు ఏడు రూట్లలో ఏడు బస్సులు, ఇతర వాహనాలతో సిబ్బందిని తరలించనున్నట్లు ఏఆర్‌వో రమేశ్ వివరించారు.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

దివాన్‌చెరువు బ్రాంచ్, రాజమండ్రి-533104. ఫోన్ నెం.: 0883-2442772

అనుబంధం - 16

ఇ-వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరా & స్థిరాస్థుల అమ్మకము)

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, దివాన్‌చెరువు, రాజమండ్రి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం ఈ క్రింది ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలను వసూలు చేయడానికి క్రింద పేర్కొన్న సందర్భాలలో ఛార్జ్ చేయబడిన ఆస్తి/ల యొక్క ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 ప్రకారం) "ఎక్కడ ఉందో అలాగే ఉన్నది" మరియు "ఏది ఉన్నదో అదే విధంగా" పద్ధతిలో తేది.03-12-2026 విక్రయించబడుతుందని మరియు ఇక్కడ పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయబడింది. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), బకాయి మొత్తం, స్థిరాస్తి వివరములు మరియు ఋణభారములు, స్వాధీనత విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు : శ్రీమతి ఖాతిన్ బీబి, భర్త : హాసన్ ఖాన్, ఋణగ్రహీత యొక్క చట్టరీత్యావారసులు పేరు మరియు చిరునామా : 1. శ్రీమతి షేక్ మెహరున్నీసా బేగం, తండ్రి: హసన్ ఖాన్ (ఋణగ్రహీత యొక్క చట్టబద్ధమైన వారసురాలు), 2. శ్రీమతి ఫాతిమున్నీసా షేక్, తండ్రి: హసన్ ఖాన్ (ఋణగ్రహీత యొక్క చట్టబద్ధమైన వారసురాలు), 3. శ్రీ మహమ్మద్ హుస్సేన్ ఖాన్, తండ్రి: హసన్ ఖాన్ (ఋణగ్రహీత యొక్క చట్టబద్ధమైన వారసుడు), 4. శ్రీ మహమ్మద్ బాషా ఖాన్, తండ్రి: హసన్ ఖాన్ (ఋణగ్రహీత యొక్క చట్టబద్ధమైన వారసుడు), వీరందరి నివాసం: డోర్ నెం. 23-3-11, సాయి రామ్ నగర్, రాజమండ్రి. మరియు తేదీ 18-04-2023 నాటి ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ ప్రకారం క్రింది చట్టబద్ధమైన వారసులు మరణించినట్లు పేర్కొనబడింది : 1. మహమ్మద్ జిలానీ, తండ్రి: హసన్ ఖాన్, 2. మహమ్మద్ ఖాన్, తండ్రి: హసన్ ఖాన్, 3. మహమ్మద్ రెహమాన్ ఖాన్, తండ్రి: హసన్ ఖాన్

బకాయి మొత్తం : MORT లోన్ ఖాతా నెం.96 కు చెంది తేది.31.05.2026 నాటికి రూ.14,26,550/- (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై ఆరు వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) మరియు తేది.01-06-2026 నుండి జమకూడు తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్: ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, దివాన్‌చెరువు బ్రాంచ్, రాజమండ్రి. ఫోన్ నెం. : 0883-2442772

స్థిరాస్తుల వివరములు: తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి సబ్-రిజిస్ట్రీ, రాజమండ్రి తాలూకా, రాజమండ్రి మున్సిపాలిటీ, ప్రస్తుత రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, వార్డు నెం. 13, ఏరియా నెం. 23వ లోకాలిటీలో గల డోర్ నెం.23-3-11 కలిగిన తాటిపాక ఇల్లు మరియు స్థలము శ్రీమతి ఖాతీన్ బీబీ, భర్త: హసన్ ఖాన్ గారికి చెందిన తేదీ 08-04-1980 నాటి రిజిస్టర్డ్ అసలు అమ్మకపు పత్రం దస్తావేజు నెం.1492/1980 పరిధిలోని 450 చదరపు గజాల మొత్తం స్థలం నుండి, తేదీ 03-09-1986 నాటి సెటిల్‌మెంట్ పత్రం దస్తావేజు నెం.7663/1986 ద్వారా బదలాయించిన 160 చదరపు గజాల స్థలం (ఉమ్మడి దారి మినహాయించి), మిగిలిన 264 చదరపు గజాలు లేదా 220 చదరపు మీటర్ల స్థలము మరియు అందులోని పాత పెంకుటిల్లునకు హద్దులు : తూర్పు: శివాజీ టవర్స్---44.0 అడుగులు, దక్షిణం: ఇతరుల భవనం---54.0 అడుగులు, పడమర: ఉమ్మడి బాట---44.0 అడుగులు, ఉత్తరం: ఈ ప్లాటులో షేక్ మస్తాన్‌కు అమ్మగా మిగిలిన స్థలం---54.0 అడుగులు.

పై సరిహద్దుల మధ్య గల 264 చదరపు గజాలు లేదా 220 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన స్థలము (తేదీ 08-04-1980 నాటి అసలు రిజిస్టర్డ్ అమ్మకపు పత్రం దస్తావేజు నెం: 1492/1980 కింద కవర్ చేయబడిన ఆస్తి నుండి 160 చదరపు గజాల అమ్మకం పోను మరియు ఉమ్మడి బాట మినహాయించగా మిగిలిన ఆస్తి) మరియు అందులోని పాత పెంకుటిల్లు, అన్ని రకాల ఈజ్‌మెంట్ హక్కులతో కలిపి.
(తేదీ 03-09-1986 నాటి సెటిల్‌మెంట్ పత్రం దస్తావేజు నెం: 7663/1986 ప్రకారం 160 చదరపు గజాలను మినహాయించిన తర్వాత).

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

రిజర్వు ధర : రూ.74,00,000/-	ఇ.ఎం.డి. (బయానా) : రూ.7,40,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

బహిరంగ ఇ-వేలం సమయం మరియు స్థలం లేదా అమ్మకం పూర్తయిన సమయం తర్వాత ఏదైనా ఇతర పద్ధతిలో జరుపబడును
(1) బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం : ఆస్తుల దిగువ తెలుపబడినది, (2) పొడిగింపు : నిరంతర బిడ్డింగ్ ప్రక్రియ కొనసాగే వరకు (3) బిడ్ కరెన్సీ & యూనిట్ కొలత : ఇండియన్ రూపాయలలో ఉండును.

ఇ-వేలం తేది.03-12-2026 న ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 03.00 గం॥ వరకు నిర్వహించబడుతుంది. అపరిమితంగా (10 నిమిషాల పొడిగింపు)
ఇ.ఎం.డి. చెల్లింవలసిన తేది & సమయం : తేది.03-12-2026 న మధ్యాహ్నం 02.00 గంటల వరకు
ఆస్తి తనిఖీ కొరకు ఏదైనా బ్యాంక్ పని దినంలో తేది.25-11-2026 నుండి తేది.02-12-2026 వరకు
కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీతో సంప్రదించండి.

చెల్లింపు సమయం మరియు విధానం : విజయవంతమైన బిడ్డర్ ఇప్పటికే చెల్లించిన EMD (10%) ను సర్దుబాటు చేసిన తర్వాత, అమ్మకపు ధరలో 25% డిపాజిట్ చేయాలి, అంటే అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాత వెంటనే, అదే రోజు లేదా తదుపరి పని దినం తర్వాత కాదు. అలా చేయకపోతే బిడ్డర్ డిపాజిట్ చేసిన ధనాన్ని జప్తు చేస్తారు. అమ్మకపు ధరలో మిగిలిన 75% సెక్యూర్డ్ ఆస్తి అమ్మకాన్ని నిర్ధారించిన 15వ రోజు లేదా అంతకు ముందు లేదా సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు వేలం కొనుగోలుదారు మధ్య వేలం తేదీ నుండి మూడు నెలలకు మించకుండా వ్రాతపూర్వకంగా అంగీకరించబడిన పొడిగించిన వ్యవధిలో చెల్లించబడుతుంది.
విక్రయించబడే స్థిరాస్తుల తనిఖీ తేది. 25-11-2026 నుండి తేది. 02-12-2026 వరకు కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు ఉద్దేశించిన బిడ్డర్లు ఆస్తులు మరియు వాటి వివరణ గురించి తమకు తామే తెలుసుకుని సంతృప్తి చెందాలి. మొబైల్ నంబర్‌లలో సంప్రదించవలసిన వ్యక్తులు :1) (శ్రీ పందిరి వీర వెంకట కుమార్, తండ్రి : వీరభద్రరావు, అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ : ఆర్యాపురం, రాజమండ్రి. మొబైల్ నంబర్: 96422 22929, , 2) శ్రీ టి.వేణుగోపాలరావు (అసోసియేట్, మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, బ్యాంక్ ఆమోదించిన రిజల్యూషన్ ఏజెంట్లు), మొబైల్ : 70753 35636.

ఇతర నిబంధనలు : (ఎ) ఈ-వేలం బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ SISL ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com లో నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు ఈ-వేలం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నారని మరియు https://www.baanknet.com లో అందించిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వాలెట్‌లో ఇంటర్నెట్ డబ్బును డిపాజిట్ చేశారని నిర్ధారించుకోవాలి. (బి) లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ/ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్‌లో నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు https://www.baanknet.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. (సి) అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (డి) http.www.aryapurambank.com మరియు వెబ్‌సైట్ https://www.baanknet.com లో అందించిన లింక్‌ను చూడండి. & టోల్ ఫ్రీ నంబర్ : + 91 8291220220, మెయిల్ ఐడి : support.baanknet@psbaliaince.com.

SARFAESI చట్టంలోని నిబంధన 8(6) క్రింద చట్టబద్ధమైన నోటీసు

పైన పేర్కొన్న తేదీన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కోసం వేలం నిర్వహించడం గురించి SARFAESI చట్టం 2002లోని నియమం 8(6) కింద పైన పేర్కొన్న ఋణం యొక్క ఋణగ్రహీతలు / హామీదారులకు ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

తేది: 26.10.2026, ప్రదేశం: రాజమండ్రి | సం/- అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్